రాగం: సింధుభైరవి

తాళం: ఆది

మఱచితిమంటె మరిలేదు
తఱితో దలచవో దైవము మనసా

1. పుట్టుచునున్నది పోవుచునున్నది
పట్టపు జీవుల ప్రపంచము
నట్టనడుమనే నరహరినామము
గుట్టున దలచవో గొనకొని మనసా

2. లోపల వెలుపల లోగొనివున్నది
శ్రీపతి మహిమల సృష్టియిదే
ఏపున శ్రీవేంకటేశ్వరుడితడే
దాపని నమ్ముచు దలచవో మనసా